# Programme on Clean and green at Silpavani on 07-10-2021

# తల్లిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి శ్రమించాలి-ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ



ద్రావిడ విశ్వవిద్యాలయం శిల్పావని ప్రాంగణంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ, కులసచివులు ఏకే వేణుగోపాల్ రెడ్డి, రెక్టర్ ఆచార్య రాజేంద్ర ప్రసాద్, డీన్ ఆచార్య ఆక్యూటర్ బాబు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ చిన్న రెడ్డయ్య

ప్రతి ఒక్కరూ తన తల్లి ఇంటి ముందు ఏ విధంగా ఉదయం లేవగానే ఇంటి ముందు శుభ్రం చేస్తుందో అలాగే ప్రతి విద్యార్థి తాను చదువుకుంటున్నా విద్యాసంస్థలోని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థి పై ఉందని ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ తెలిపారుద్రావిడ విశ్వవిద్యాలయం లోని శిల్పావని ప్రాంతంలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ద్రావిడ విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ కులసచివులు డాక్టర్ ఏ కె వేణుగోపాల్ రెడ్డి రెక్టర్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ వర్సిటీ డీన్ ఆచార్య అక్యూటర్ బాబులు ప్రారంభించగా వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్. చిన్న రెడ్డయ్య ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులతో కలసి ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ టీం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్సిటీ ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ కేవలం చదువు అంటే పుస్తకాల్లో ఉన్న అక్షరాలే కాదు ప్రతిమనిషి ప్రకృతితో పోరాటం చేస్తారు ఆ తరువాత సమాజంతోను, తనతో తాను పోరాటం చేస్తాడు ఎప్పుడైతే మన పరిసరాలను ప్రకృతిని కాపాడుకుంటామో అప్పుడే అన్ని విధాల సుఖంగా సంతోషంగా గౌరవంగా ఉంటాము. ఒకరిద్దరు కలిసి పనిచేసే కంటే 200 అంతకన్నా ఎక్కువ మంది కలిసి పని చేస్తే ఏ పనైనా సరే సక్రమంగా నెరవేర్చ గలము అప్పుడే అనుకున్న దిశకు ప్రయాణించవచ్చు ఇది ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఆయన తెలిపారుపచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ద్రావిడ విశ్వవిద్యాలయం లోని శిల్పా వని ప్రాంతంలో ఇటీవల కురిసిన వర్షాలకు అనేక రకాల ల పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి పోయాయి. పిచ్చి మొక్కలను రాళ్లను తొలగించి గుంతలు గా ఉన్న చోట మట్టితో చదును చేసి కార్యక్రమం నిర్వహించారు

ఈ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ కులసచివులు ఏకే డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సమక్షంలో నిర్వహించారుఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయంలోని వివిధ శాఖలకు సంబంధించిన పీఠాధిపతులు, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ కు సంబంధించిన డాక్టర్ ఎస్ చిన్న రెడ్డయ్య డాక్టర్ వి గోపాల్ డాక్టర్ వి పలని డాక్టర్ డి శ్రీ ప్రియా డాక్టర్ ఎం సి కేశవమూర్తి డాక్టర్ వి మేరీ జ్యోతి వివిధ కోర్సులకు సంబంధించిన రెండు వందల మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



మహిళా విద్యార్థుల చేత శ్రమదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎస్ చిన్న రెడ్డయ్య




Dravidian University, Ku






NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
DRAVIDIAN UNIVERSITY
OPENING OF
'ŚILPA VANI'
By
SRI K.V. RAMANACHARI, I.A.S.
On 23rd October 2007
PRESIDENT
Vice - Chancellor